| SUBJECT CODE | SUBJECT |
|---|---|
| A-23-18 | TELUGU |

| HALL TICKET NUMBER | PAPER |
|---|---|
| | II |

| OMR SHEET NUMBER | NUMBER OF QUESTIONS |
|---|---|
| | 100 |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES |
|---|---|---|
| 2 HOURS | 200 | 16 |

QUESTION BOOKLET NUMBER

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidates Signature** **Name and Signature of Invigilator**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of hundred multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle or half circle or semi circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థికి సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్‌టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము వంద (100) బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది మొదటి ఐదు నిమిషములలో <u>ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.</u>
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్ పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. కాగితపు సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్న పత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్ట స్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతి ప్రశ్నకు సరైన జవాబును ఎన్నుకొని OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన జవాబు సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి
   **ఉదాహరణ :** (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే.
5. ప్రశ్నలకు జవాబును ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రం పై వేరొక చోట గుర్తించిన లేక సగ వృత్తం లేదా అసంపూర్ణ వృత్తాన్ని నింపిన మీ జవాబు మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీ స్థలములో చేయాలి.
8. OMRపత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. **పరీక్ష పూర్తయిన తర్వాత OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి.** వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్ళకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్ళవచ్చు
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్ష గదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

## TELUGU
తెలుగు
## Paper – II
పేపర్ – II

**I. 1-20** ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి.

**1.** ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణం రాసినవారు.
(A) ఎల్లిస్
(B) సి.పి. బ్రౌన్
(C) కాల్డ్ వెల్
(D) ఎమినో

**2.** ద్రావిడ భాషల్లో పదాది 'ర' కార 'ల' కారాలు ఏర్పడానికి కారణం ?
(A) వర్ణలోపం
(B) వర్ణ వ్యత్యయం
(C) వర్ణ సమీకరణం
(D) తాలవ్యీకరణం

**3.** 'సన్నాసి' పదంలో జరగిన అర్థ పరిణామం
(A) అర్థగౌరవం
(B) అర్థ వ్యాకోచం
(C) అర్థన్యూనత
(D) సభ్యోక్తి

**4.** 'తుకం' ఏ మాండలిక పదం ?
(A) కోస్తాంధ్ర
(B) రాయలసీమ
(C) ఉత్తరాంధ్ర
(D) తెలంగాణ

**5.** 'ఆముక్తమాల్యద' ఈ కింది తమిళ పద సంపుటికి సంస్కృతీకరణం
(A) చూడి కొడుత్తాళ్
(B) చూడి ముడిత్తాళ్
(C) మూడి కొడుత్తాళ్
(D) చూడి విడుత్తాళ్

**6.** రాధాకృష్ణుల ప్రణయాన్ని మొట్ట మొదటిసారిగా ప్రస్తావించిన తెలుగు కావ్యం
(A) భీమేశ్వర పురాణము
(B) ఆముక్తమాల్యద
(C) రాధా మాధవము
(D) శృంగార నైషధము

**7.** తెలంగాణా ప్రాంతంలో వచ్చిన తొలి వచన కావ్యం
(A) మహైక
(B) సుమ విలాపం
(C) తెలంగాణ
(D) రైతు రామాయణం

**8.** 'ఫోక్‌లోర్' అనే పదాన్ని మొట్టమొదట ప్రయోగించిన వ్యక్తి
(A) అలన్ డండస్
(B) డబ్ల్యు.జె. థామ్స్
(C) జె.జె. థామ్సన్
(D) సి.పి. బ్రౌన్

**9.** వీరుల స్మృతి చిహ్నం
(A) వీరగల్లు
(B) వీరతాడు
(C) వీర గాథ
(D) వీర కంకణం

**10.** మన అలంకారాలలో అనుప్రాసవంటి వక్రతా భేదము
(A) ప్రకరణ వక్రత
(B) వర్ణ విన్యాస వక్రత
(C) ప్రబంధ వక్రత
(D) వాక్య వక్రత

11. అనుచిత విభావాలంబనం కలది
(A) రసా భాసము
(B) రస భంగము
(C) రసౌచిత్యము
(D) రస సంకరము

12. ధ్వని విజ్ఞానాన్ని తెలిపే ప్రాచీన సంస్కృత గ్రంథాలు
(A) ఛందస్సు
(B) శిక్ష
(C) నిరుక్తం
(D) జ్యోతిషం

13. 'దీపశిఖా కాళిదాసు' అనటానికి కారణమైన కాళిదాసు కావ్యంలోని ఘట్టం
(A) ఇందుమతీ స్వయంవరం
(B) పార్వతీ తపస్సు
(C) కౌత్సుని వృత్తాంతం
(D) కణ్వాశ్రమ వర్ణన

14. ఏకామ్రనాథుని చారిత్రక కావ్యం
(A) కాటమరాజు చరిత్ర
(B) ప్రతాప చరిత్ర
(C) వీరభద్రుని చరిత్ర
(D) గణపతి దేవ చరిత్ర

15. 'నీలగిరి చరిత్ర' కర్త
(A) వెన్నెల కంటి సుబ్బారావు
(B) ఏనుగుల వీరాస్వామి
(C) బేతపూడి సుందరరాయుడు
(D) కోలా శేషాచలకవి

16. ఉదాహరణ కావ్య ప్రక్రియకు శ్రీకారం చుట్టింది
(A) పాల్కురికి సోమన
(B) నాచన సోమన
(C) కొఱవి గోపరాజు
(D) విశ్వనాథ సత్యనారాయణ

17. చిలుకూరి దేవపుత్ర నవల
(A) నేను చీకటి
(B) చీకటి పూలు
(C) పున్నాగ పూలు
(D) చీకట్లో నల్లపిల్లి

18. 'కన్యాశుల్కం నాటక కళ' గ్రంథకర్త
(A) సర్దేశాయి తిరుమలరావు
(B) సెట్టి ఈశ్వరరావు
(C) కేతవరపు రామకోటి శాస్త్రి
(D) పొలగుమ్మి పద్మరాజు

19. 'తిక్కన శిల్పంపు తెనుగుతోట'– అని కీర్తించింది.
(A) విశ్వనాథ సత్యనారాయణ
(B) మరుపూరు కోదండ రామిరెడ్డి
(C) రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ
(D) కేతవరపు రామకోటి శాస్త్రి

20. కురుక్షేత్ర సంగ్రామంలో ఒరిగిన చివరి సర్వ సైన్యాధ్యక్షుడు
(A) శల్యుడు
(B) ద్రోణుడు
(C) దుర్యోధనుడు
(D) అశ్వత్థామ

**II. 21-40** ప్రశ్నలలో సరైన జంటలను గుర్తించండి.

21. అర్థ సంకోచం చెందిన పదాలు

| | |
|---|---|
| i) కైంకర్యం | ii) ముహూర్తం |
| iii) కోక | iv) ఆరాధ్యుడు |

(A) i, ii
(B) ii, iii
(C) iii, iv
(D) i, iii

**22.** లింగ బోధక విధానం లేని ద్రావిడ భాషలు

i) తోడ
ii) బ్రాహూయీ
iii) తెలుగు
iv) కన్నడం

(A) ii, iii
(B) i, ii
(C) ii, iv
(D) iii, iv

**23.** శాసన భాషపై పరిశోధన చేసినవారు

i) బూదరాజు రాధాకృష్ణ
ii) కె.కె. రంగనాథాచార్యులు
iii) చేకూరి రామారావు
iv) తూమాటి దోణప్ప

(A) i, iii
(B) i, ii
(C) ii, iv
(D) iii, iv

**24.** వ్యావహారిక భాషావాదానికి వ్యతిరేకంగా కృషి చేసిన వారు

i) గిడుగు రామమూర్తి
ii) జయంతి రామయ్య
iii) కొక్కొండ వెంకటరత్నం
iv) తాపీ ధర్మారావు

(A) i, ii
(B) ii, iii
(C) ii, iv
(D) i, iv

**25.** తొండరడిప్పొడి ఆళ్వారుల చరిత్రను కావ్యంగా రచించిన కవులు

i) చదలవాడ మల్లన
ii) సారంగు తమ్మయ్య
iii) వెన్నెలకంటి సూరన
iv) తరిగొప్పు మల్లన

(A) ii, iii
(B) i, iv
(C) i, ii
(D) ii, iv

**26.** ద్వ్యర్థి కావ్యాలు రాసిన కవులు

i) నెల్లూరి వీర రాఘవ కవి
ii) ఎలకూచి బాల సరస్వతి
iii) లంకా మృత్యుంజయుడు
iv) చిత్రకవి సింగరాచార్యుడు

(A) i, ii
(B) ii, iii
(C) i, iv
(D) iii, iv

**27.** ఇస్మాయిల్ రచనలు

i) రాత్రి వచ్చిన రహస్యపు వాన
ii) వెలుతురు పిట్టలు
iii) జారుడు బల్లపైకి
iv) చెట్టు నా ఆదర్శం

(A) ii, iii
(B) i, iv
(C) ii, iv
(D) i, iii

**28.** మార్మిక కవిత్వానికి లక్ష్య ప్రాయమైనవి

i) నిశాంతం
ii) రహస్తంత్రి
iii) కప్పల నిశ్శబ్దం
iv) రహస్య ద్వారం

(A) i, ii
(B) ii, iii
(C) iii, iv
(D) ii, iv

**29.** జానపద గేయాలపై విమర్శనాత్మక కృషి చేసిన వారు

i) పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి
ii) చింతా దీక్షితులు
iii) ఎస్.వి. రామారావు
iv) ఎస్.వి. సత్యనారాయణ

(A) i, iii
(B) i, iv
(C) i, ii
(D) ii, iii

30. 'ఆలిచిప్పలు–ఆణిముత్యాలు' అనే జానపదగేయ సంకలనం చేసిన వారు
i) బి. రామరాజు
ii) తంగిరాల వెంకట సుబ్బారావు
iii) ఆర్వీయస్ సుందరం
iv) కె. సుమతి
(A) ii, iii
(B) i, ii
(C) iii, iv
(D) ii, iv

31. రస నిష్పత్తికి గల నిర్వచనాలు
i) అనుమితి
ii) ఉత్పత్తి
iii) అభివ్యక్తి
iv) అనుచితం
(A) i, ii, iv
(B) ii, iii, iv
(C) i, iii, iv
(D) i, ii, iii

32. శబ్ద శక్తులు
i) అభిధ
ii) లక్షణ
iii) సంకేతము
iv) సుప్రసిద్ధము
(A) i, iii
(B) i, ii
(C) i, iv
(D) ii, iv

33. అప్పయ్య దీక్షితుల రచనలు
i) వృత్తి వార్తిక
ii) చిత్ర మీమాంస
iii) లక్షణావృత్తి
iv) రస మీమాంస
(A) i, iii
(B) ii, iii
(C) ii, iv
(D) i, ii

34. భాసుని నాటకాలు
i) సేతుబంధం
ii) చండ కౌశికం
iii) ప్రతిమ
iv) అవి మారకం
(A) iii, iv
(B) i, iv
(C) i, ii
(D) i, iii

35. బంగారు నాణాలు
i) గద్యానము
ii) మాడ
iii) పుట్టి
iv) తూము
(A) i, iii
(B) i, iv
(C) i, ii
(D) ii, iii

36. విజయనగర రాజుల పాలనలో మెట్టమాగాణి భూములను ఈ విధంగా పిలిచేవారు
i) కాడాంబరం
ii) సంగోరు
iii) ముంగోరు
iv) నీరాంబరం
(A) ii, iii
(B) i, iv
(C) ii, iv
(D) i, iii

37. కథా కావ్యాలు
i) విక్రమార్క చరిత్ర
ii) సింహాసన ద్వాత్రింశిక
iii) శృంగార శాకుంతలము
iv) శృంగారనైషధము
(A) ii, iii
(B) ii, iv
(C) i, iii
(D) i, ii

**38.** కాకతీయ చక్రవర్తుల చరిత్ర నేపథ్యంగాగల నవలలు

i) వీరావేశం ii) వరాహముద్ర

iii) భ్రమర iv) ఉమాపతి

(A) i, ii

(B) ii, iii

(C) ii, iv

(D) i, iv

**39.** పి.వి. రమణ నాటకాలు

i) యాచకులు ii) చలి చీమలు

iii) వెంటాడే నీడలు iv) కాళరాత్రి

(A) i, ii

(B) ii, iv

(C) ii, iii

(D) i, iv

**40.** నన్నయ నాగస్తుతి పద్యాలు

i) బహువన పాదపాబ్ధి

ii) అరిది తపో విభూతి

iii) జలధి కిలోలవీచి

iv) నరసుర సిద్ధకింపురుష

(A) ii, iii

(B) i, ii

(C) iii, iv

(D) ii, iv

**III. 41-55** ప్రశ్నలకు కింది నిర్దేశ (ని) హేతు వాక్యాల (హే) పరస్పర సంబంధాలను గుర్తించండి.

**41. (ని)** తమిళులు తెలుగును వడగు అన్నారు.

**(హే)** తమిళులకు తెలుగు వారు ఉత్తర దిశగా ఉన్నారు కాబట్టి.

(A) (ని) సరైనది (హే) సరికాదు

(B) (ని) సరికాదు (హే) సరైనది

(C) (ని) (హే) రెండూ సరికావు

(D) (ని) (హే) రెండూ సరైనవి

**42. (ని)** ప్రాచీన తెలుగు భాషలో సాధు, శకట రేఫలు ప్రత్యేక వర్ణాలు

**(హే)** అర్థ భేదక సామర్థ్యం ఉండటం చేత

(A) (ని) సరైనది (హే) సరికాదు

(B) (ని) (హే) రెండూ సరైనవి

(C) (ని) (హే) రెండూ సరికావు

(D) (ని) సరికాదు (హే) సరైనది

**43. (ని)** దేశ భాషలందు తెలుగు లెస్స అన్న రాయలవారి ఉక్తి బహు ప్రసిద్ధం.

**(హే)** రాయల వారు బహుభాషా కోవిదుడు కాబట్టి.

(A) (ని) (హే) రెండూ సరైనవి

(B) (ని) సరైనది (హే) సరికాదు

(C) (ని) సరికాదు (హే) సరైనది

(D) (ని) (హే) రెండూ సరికావు

**44. (ని)** ఆముక్త మాల్యదకు విష్ణు చిత్తీయమని నామాంతరం.

**(హే)** ఈ ప్రబంధం విష్ణు చిత్తునితో ముడిపడి ఉంది కాబట్టి.

(A) (ని) (హే) రెండూ సరైనవి

(B) (ని) సరైనది (హే) సరికాదు

(C) (ని) (హే) రెండూ సరికావు

(D) (ని) సరికాదు (హే) సరైనది

**45. (ని)** కావ్య పురాణ ప్రక్రియలకు స్పర్ధ శ్రీనాథయుగంలో కనిపిస్తుంది.

**(హే)** ఆ యుగ కవులు రెండు ప్రక్రియలలోను సమర్థులు కావడం చేత.

(A) (ని) (హే) రెండూ సరైనవి

(B) (ని) సరైనది (హే) సరికాదు

(C) (ని) సరికాదు (హే) సరైనది

(D) (ని) (హే) రెండూ సరికావు

46. (ని) వివాహ వ్యవస్థనుద్దేశించి రాసిన నవలకు ఎండమావులు అని కామేశ్వరి పేరు పెట్టారు.
(హే) వివాహ వ్యవస్థ ఎండమావిలాంటిదని రచయిత్రి ఉద్దేశం కాబట్టి.
(A) (ని) సరికాదు (హే) సరైనది
(B) (ని) సరైనది (హే) సరికాదు
(C) (ని) (హే) రెండూ సరైనవి
(D) (ని) (హే) రెండూ సరికావు

47. (ని) దేశ భాషలన్నిటిపై సంస్కృత ప్రభావం కనిపిస్తుంది.
(హే) సంస్కృతమే దేశభాషలన్నిటికీ మాతృక కాబట్టి.
(A) (ని) (హే) సరి
(B) (ని) (హే) సరికాదు
(C) (ని) సరైనది (హే) సరికాదు
(D) (ని) సరికాదు (హే) సరైనది

48. (ని) రస సిద్ధాంతం ఆధునిక కాలానికి పనికి రాదు.
(హే) ఆధునిక కవిత్వంలో కథా కావ్యాలకు తావులేదు కాబట్టి.
(A) (ని) (హే) సరైనవి
(B) (ని) (హే) రెండూ సరికావు
(C) (ని) సరైనది (హే) సరికాదు
(D) (ని) సరికాదు (హే) సరైనది

49. (ని) తెలుగులో అలంకార శాస్త్ర రచనలు తక్కువ.
(హే) తెలుగు వాళ్ళకు ఆ శాస్త్ర రచనకు అవసరమైన శక్తి లేదు కాబట్టి.
(A) (ని) సరి (హే) సరికాదు
(B) (ని) (హే) రెండూ సరైనవి
(C) (ని) (హే) రెండూ సరికావు
(D) (ని) సరికాదు (హే)సరైనది

50. (ని) నన్నయ పద్యశైలిని భద్రగజంతో ఎర్రన పోల్చాడు.
(హే) ఉదాత్తంగా, ఠీవిగా తొట్రుపాటు లేకుండా పద్యం సాగటం చేత.
(A) (ని) (హే) రెండూ సరికావు
(B) (ని) (హే) రెండూ సరైనవి
(C) (ని) సరైనది (హే) సరికాదు
(D) (ని) సరికాదు (హే) సరైనది

51. (ని) తిక్కన పాతపడ్డ మాటల్ని ప్రయోగించలేదు.
(హే) పాతబడ్డ మాటలు రసదోహదం చేయవని భావించటం చేత.
(A) (ని) (హే) రెండూ సరైనవి
(B) (ని) (హే) రెండూ సరికావు
(C) (ని) సరైనది (హే) సరికాదు
(D) (ని) సరికాదు (హే) సరైనది

52. (ని) యజుర్వేదంలో ఒక భాగం కృష్ణయజుర్వేదం.
(హే) అది శ్రీకృష్ణునికి సంబంధించిన విశేషాలను వివరిస్తుంది కాబట్టి.
(A) (ని) సరైనది (హే) సరికాదు
(B) (ని) సరైనది (హే) సరైనది
(C) (ని) సరికాదు (హే) సరైనది
(D) (ని) సరికాదు (హే) సరికాదు

53. (ని) కాళిదాసు తన నాటకానికి విక్రమోర్వశీయం అని పేరు పెట్టారు.
(హే) ఇందులో ఊర్వశి విక్రముల ప్రణయం వర్ణింపబడింది కాబట్టి.
(A) (ని) సరికాదు (హే) సరైనది
(B) (ని) (హే) రెండూ సరైనవి
(C) (ని) (హే) రెండూ సరికావు
(D) (ని) సరైనది (హే) సరికాదు

54. (ని) అలంకార శాస్త్రమంతా ప్రాచీన సంస్కృత గ్రంథాలకు మాత్రమే వర్తిస్తుంది.
(హే) ఆలంకారికులు సంస్కృత సాహిత్యాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని రాయటం చేత.
(A) (ని) (హే) రెండూ సరైనవి
(B) (ని) సరైనది (హే) సరికాదు
(C) (ని) సరికాదు (హే) సరైనది
(D) (ని) (హే) రెండూ సరికావు

55. (ని) సమ్మక్క సారక్క జాతర నిర్గుణోపాసనకు ఆనవాలు.

(హే) జానపదులంతా నిర్గుణోపాసకులు కాబట్టి.

(A) (ని) (హే) రెండూ సరైనవి

(B) (ని) సరైనది (హే) సరికాదు

(C) (ని) సరికాదు (హే) సరైనది

(D) (ని) (హే) రెండూ సరికావు

**IV. 56-75** ప్రశ్నలకు సరయిన వరుస క్రమాన్ని గుర్తించండి.

56. బాల వ్యాకరణ పరిచ్ఛేదాలు

(A) ఆచ్ఛికం, కారకం, తత్సమం, సమాసం

(B) కారకం, తత్సమం, ఆచ్ఛికం, సమాసం

(C) తత్సమం, ఆచ్ఛికం, కారకం, సమాసం

(D) సమాసం, ఆచ్ఛికం, తత్సమం, కారకం

57. (A) తెనుంగు, తెలుంగు, తెనుగు, తెలుగు

(B) తెనుంగు, తెనుగు, తెలుంగు, తెలుగు

(C) తెనుగు, తెలుగు, తెనుంగు, తెలుంగు

(D) తెలుంగు, తెనుంగు, తెలుగు, తెనుగు

58. (A) దంతమూలీయ స్పర్శం, దంత మూలీయ పార్శ్వికం, దంతమూలీయ కంపితం, దంత మూలీయ తాడితం

(B) దంతమూలీయ పార్శ్వికం, దంతమూలీయ స్పర్శం, దంతమూలీయ కంపితం, దంతమూలీయ తాడితం

(C) దంతమూలీయ కంపితం, దంతమూలీయ స్పర్శం, దంతమూలీయ తాడితం, దంతమూలీయ పార్శ్వికం

(D) దంతమూలీయ తాడితం, దంతమూలీయ పార్శ్వికం, దంతమూలీయ స్పర్శం, దంతమూలీయ కంపితం

59. (A) వాక్యం, పదం, ధ్వని, వర్ణం

(B) ధ్వని, వర్ణం, పదం, వాక్యం

(C) ధ్వని, పదం, వాక్యం, వర్ణం

(D) పదం, ధ్వని, వాక్యం, వర్ణం

60. (A) గౌరీ కల్యాణం, చిరుతొండనంబి కథ, సముద్ర మథన వృత్తాంతం కిరాతార్జునీయం

(B) చిరుతొండనంబి కథ, సముద్ర మథన వృత్తాంతం, కిరాతార్జునీయం, గౌరీకల్యాణం

(C) గౌరీ కళ్యాణం, సముద్ర మథన వృత్తాంతం, కిరాతార్జునీయం, చిరుతొండనంబి కథ

(D) చిరుతొండనంబి కథ, గౌరీ కల్యాణం, సముద్ర మథన వృత్తాంతం, కిరాతార్జునీయం

61. (A) శ్రీపతి పండితుడు, శివలెంక మంచన, మల్లికార్జున పండితుడు, పాల్కురికి సోమన

(B) శివలెంకమంచన, మల్లికార్జున పండితుడు, పాల్కురికి సోమన, శ్రీపతి పండితుడు

(C) శ్రీపతి పండితుడు, పాల్కురికి సోమన, శివలెంక మంచన, మల్లికార్జున పండితుడు

(D) శ్రీపతి పండితుడు, శివలెంక మంచన, పాల్కురికి సోమన, మల్లికార్జున పండితుడు

62. (A) అమృతాభిషేకం, ధ్వజమెత్తిన ప్రజ, జ్వాలాలేఖిని, అగ్నిధార

(B) అగ్నిధార, అమృతాభిషేకం, ధ్వజమెత్తిన ప్రజ, జ్వాలాలేఖిని

(C) ధ్వజమెత్తిన ప్రజ, జ్వాలాలేఖిని, అగ్నిధార, అమృతాభిషేకం

(D) అమృతాభిషేకం, జ్వాలాలేఖిని, అగ్నిధార, ధ్వజమెత్తిన ప్రజ

63. (A) ఖడ్గసృష్టి, మోహనా ! ఓ మోహనా !, రుధిరజ్యోతి, కొయ్యగుర్రం

(B) కొయ్యగుర్రం, ఖడ్గసృష్టి, రుధిర జ్యోతి, మోహనా ! ఓ మోహనా !

(C) రుధిరజ్యోతి, ఖడ్గసృష్టి, కొయ్యగుర్రం, మోహనా ! ఓ మోహనా!

(D) ఖడ్గసృష్టి, రుధిరజ్యోతి, కొయ్యగుర్రం, మోహనా ! ఓ మోహనా

64. (A) జానపదగేయ వాఙ్మయ పరిచయము జానపద గేయ వాఙ్మయ వ్యాసావళి, మున్నీరు, మిన్నేరు

(B) జానపదగేయ వాఙ్మయ వ్యాసావళి, మిన్నేరు, మున్నీరు, జానపదగేయ వాఙ్మయ పరిచయము

(C) జానపద గేయ వాఙ్మయ పరిచయము, మిన్నేరు, మున్నీరు, జానపదగేయ వాఙ్మయ వ్యాసావళి

(D) జానపదగేయ వాఙ్మయ పరిచయము, జానపదగేయ వాఙ్మయ వ్యాసావళి, మిన్నేరు, మున్నీరు

65. (A) విళంబి, అంగీరస, శుక్ల, ధాత
(B) శుక్ల, విళంబి, ధాత, అంగీరస
(C) శుక్ల, అంగీరస, ధాత, విళంబి
(D) అంగీరస, విళంబి, ధాత, శుక్ల

66. భరతుడు చెప్పిన రసాలక్రమం
(A) శృంగారం, హాస్యం, కరుణం, రౌద్రం
(B) హాస్యం, శృంగారం, కరుణం, రౌద్రం
(C) శృంగారం, కరుణం, రౌద్రం, హాస్యం
(D) శృంగారం, హాస్యం, రౌద్రం, కరుణం

67. (A) కావ్యమీమాంస, వక్రోక్తి జీవితం, రసగంగాధరం, ప్రతాపరుద్ర యశోభూషణం
(B) కావ్యమీమాంస, వక్రోక్తి జీవితం, ప్రతాపరుద్ర యశోభూషణం, రసగంగాధరం
(C) వక్రోక్తి జీవతం, కావ్యమీమాంస, రసగంగాధరం, ప్రతాపరుద్ర యశోభూషణం
(D) కావ్యమీమాంస, రస గంగాధరం, వక్రోక్తి జీవితం, ప్రతాపరుద్ర యశోభూషణం

68. (A) వేణీ సంహారం, ఉత్తరరామ చరిత్ర, ప్రియదర్శిక, కుందమాల
(B) వేణీ సంహారం, ప్రియదర్శిక, కుందమాల, ఉత్తరరామ చరిత్ర
(C) వేణీ సంహారం, కుందమాల, ఉత్తరరామ చరిత్ర, ప్రియదర్శిక
(D) ఉత్తరరామ చరిత్ర, ప్రియదర్శిక, వేణీసంహారం, కుందమాల

69. (A) ప్రజల మనిషి, స్వయంవరణం, దగాపడిన తమ్ముడు, పుణ్యభూమి కళ్లుతెరు
(B) ప్రజలమనిషి, దగాపడిన తమ్ముడు, స్వయంవరణం, పుణ్యభూమి కళ్లుతెరు
(C) ప్రజలమనిషి, దగాపడిన తమ్ముడు, పుణ్యభూమి కళ్లుతెరు, స్వయంవరణం
(D) స్వయంవరణం, దగాపడినతమ్ముడు, పుణ్యభూమి కళ్లుతెరు, ప్రజలమనిషి

70. (A) చంపకం, చెదపురుగులు, మైదానం, చెలియకట్ట, మట్టిమనిషి
(B) మైదానం, మట్టిమనిషి, చెలియలికట్ట, చంపకం చెదపురుగులు
(C) మైదానం, చెలియలికట్ట, మట్టిమనిషి, చంపకం, చెదపురుగులు
(D) చెలియకట్ట, మైదానం, మట్టిమనిషి, చంపకం, చెదపురుగలు

71. (A) ఒంటెద్దుబండి, పునర్జన్మ, ముందడుగు, నటనాలయం
(B) నటనాలయం, పునర్జన్మ, ఒంటెద్దుబండి, ముందడుగు
(C) పునర్జన్మ, నటనాలయం, ముందడుగు, ఒంటెద్దుబండి
(D) ముందడుగు, పునర్జన్మ, నటనాలయం, ఒంటెద్దుబండి

72. (A) వ్యాసుడు, శంతనుడు, భీష్ముడు, ధృతరాష్ట్రుడు
(B) వ్యాసుడు, భీష్ముడు, శంతనుడు, ధృతరాష్ట్రుడు
(C) శంతనుడు, భీష్ముడు, వ్యాసుడు, ధృతరాష్ట్రుడు
(D) ధృతరాష్ట్రుడు, వ్యాసుడు, భీష్ముడు, శంతనుడు

73. (A) పురంజనోపాఖ్యానం, అజామిళోపాఖ్యానం, ముచికుండుని కథ, కుచేలోపాఖ్యానం
(B) అజామిళోపాఖ్యానం, ముచికుందుని కథ, కుచేలోపాఖ్యానం, పురంజనోపాఖ్యానం
(C) అజామిళోపాఖ్యానం, కుచేలోపాఖ్యానం, పురంజనోపాఖ్యానం, ముచికుందుని కథ
(D) పురంజనోపాఖ్యానం, ముచికుందుని కథ, అజామిళోపాఖ్యానం, కుచేలోపాఖ్యానం

74. (A) మైదానం, అమీనా, వివాహం, శశిరేఖ
(B) శశిరేఖ, అమీనా, మైదానం, వివాహం
(C) శశిరేఖ, అమీనా, వివాహం, మైదానం
(D) శశిరేఖ, వివాహం, మైదానం, అమీనా

75. (A) నిగమశర్మ కథ, అయుతనియుతుల కథ, పుండరీకుని కథ, సుశీల కథ
(B) నిగమశర్మ కథ, సుశీల కథ, అయుతనియుతుల కథ, పుండరీకుని కథ
(C) పుండరీకుని కథ, నిగమశర్మ కథ, సుశీల కథ, అయతనియుతుల కథ
(D) నిగమశర్మ కథ, పుండరీకుని కథ, సుశీల కథ, ఆయుతనియుతుల కథ

76. క్రింది ప్రశ్నలోని పదాలను వాటికి సంబంధించిన భాషతో జతపర్చండి.

a) సాంబారు — i) మరాఠీ
b) లోటా — ii) కన్నడం
c) కలం — iii) తమిళం
d) బాడుగ — iv) ఉర్దూ

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (iii) | (i) | (iv) | (ii) |
| (C) | (ii) | (iv) | (iii) | (i) |
| (D) | (iii) | (ii) | (i) | (iv) |

V. 77-95 ప్రశ్నలలోని గ్రంథాలను లేదా వాదాలను లేదా సరైన రచయితలో లేదా ప్రతిపాదించిన వారితో లేదా భూమికలతో జతపర్చండి.

77. a) Language — i) గ్రియర్సన్
b) Syntactic Structure — ii) ఎ.డి. కాంబెల్
c) Linguistics sury of India — iii) బ్లూమ్‌ఫీల్డ్
d) A Grammar of Telugu Language — iv) నోమ్‌చామ్ స్కీ

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (ii) | (iii) | (i) | (iv) |
| (C) | (iii) | (iv) | (i) | (ii) |
| (D) | (ii) | (iv) | (iii) | (i) |

78. a) బూదరాజు రాధాకృష్ణ — i) తెలుగు భాషా చరిత్ర
b) చేకూరి రామారావు — ii) మాటల మూటలు
c) తూమాటి దోణప్ప — iii) తెలుగు వాక్యం
d) భద్రిరాజు కృష్ణమూర్తి — iv) జానపద కళాసంపద

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (i) | (iii) | (iv) |
| (B) | (ii) | (iii) | (iv) | (i) |
| (C) | (iv) | (iii) | (i) | (ii) |
| (D) | (iii) | (iv) | (i) | (ii) |

79. a) దస్తావేజు — i) పోర్చుగీసు
b) సిరా — ii) పారశీకం
c) టమెటా — iii) మరాఠీ
d) కొబ్బరి — iv) తుర్క్

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (ii) | (iv) | (i) | (iii) |
| (C) | (ii) | (iii) | (iv) | (i) |
| (D) | (iii) | (iv) | (ii) | (i) |

80. a) రామేశ్వర మహాత్మ్యం — i) కళువె నంజరాజు
b) శ్రీరంగ మహాత్మ్యం — ii) విజయరంగ చొక్కనాథుడు
c) సింహాచల మహత్మ్యం — iii) ఏనుగు లక్ష్మణకవి
d) హాలస్య మహాత్మ్యం — iv) కూచిమంచి తిమ్మకవి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (iii) | (ii) | (iv) | (i) |
| (C) | (iv) | (i) | (ii) | (iii) |
| (D) | (ii) | (iii) | (iv) | (i) |

81. a) నెల్లూరి వీర రాఘవ కవి — i) సారంగధరీయము
b) ఎలకూచి బాల సరస్వతి — ii) యాదవ రాఘవ పాండవీయము
c) పోకూరి కాశీపతి — iii) రాఘవయాదవ పాండవీయము
d) ఓరుగంటి సోమేశ్వర కవి — iv) రామకృష్ణార్జున రూప నారాయణీయము

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (i) | (iii) | (iv) |
| (B) | (iii) | (ii) | (iv) | (i) |
| (C) | (i) | (iv) | (ii) | (iii) |
| (D) | (iii) | (ii) | (i) | (iv) |

82. a) బండెనక బండిగట్టి — i) చెరబండరాజు
b) కొండలు పగవేసినం — ii) గూడ అంజయ్య
c) ఈఊరు మనదిరో — iii) గోరటి వెంకన్న
d) పల్లెకన్నీరు పెడుతోంది — iv) బండి యాదగిరి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (i) | (iv) | (iii) |
| (B) | (i) | (iv) | (ii) | (iii) |
| (C) | (iv) | (i) | (ii) | (iii) |
| (D) | (i) | (ii) | (iii) | (iv) |

83. a) చేతనా వర్తకవి — i) వేగుంట మోహన్ ప్రసాద్
b) దిగంబర కవి — ii) సుగం బాబు
c) పోస్ట్ మోడరన్ కవి — iii) నిఖిలేశ్వర్
d) పైగంబర కవి — iv) వే. నరసింహారెడ్డి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (iv) | (iii) | (i) | (ii) |
| (C) | (ii) | (i) | (iii) | (iv) |
| (D) | (i) | (iv) | (ii) | (iii) |

84. a) రావి ప్రేమలత — i) నిఘంటువులకెక్కని పదాలు
b) సి. వసుంధర — ii) స్త్రీల గేయాల్లో సంప్రదాయం
c) నాయని కోటేశ్వరి — iii) జానపద సాహిత్యంలో పురాగాథలు
d) పి.సరస్వతి — iv) పిల్లల పాటలు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (ii) | (iii) | (iv) | (i) |
| (C) | (i) | (iv) | (ii) | (iii) |
| (D) | (iii) | (ii) | (i) | (iv) |

85. a) తూమాటి దోణప్ప — i) జానపద గేయ సాహిత్యం
b) నాయని కృష్ణకుమారి — ii) స్త్రీల పౌరాణిక పాటలు
c) జి. రామరాజు — iii) జానపద గేయగాథలు
d) శ్రీపాద గోపాలకృష్ణ మూర్తి — iv) తెలుగు హరికథా సర్వస్వం

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iv) | (iii) |
| (B) | (iv) | (iii) | (i) | (ii) |
| (C) | (ii) | (iv) | (iii) | (i) |
| (D) | (i) | (iv) | (ii) | (iii) |

86. a) సస్యానందము — i) గౌరన
b) రత్న శాస్త్రము — ii) కూచిరాజు ఎఱ్ఱన
c) కామశాస్త్రము — iii) భైరవకవి
d) లక్షణ దీపికి — iv) దోనయామాత్యుడు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (iv) | (iii) | (ii) | (i) |
| (B) | (i) | (iv) | (ii) | (iii) |
| (C) | (i) | (iii) | (ii) | (iv) |
| (D) | (ii) | (iv) | (i) | (iii) |

87. a) మత్స్యపురాణము i) కామినేని మల్లారెడ్డి
b) పద్మ పురాణము ii) వెన్నెలకంటి సూరన
c) విష్ణు పురాణము iii) పింగళి సూరన
d) గరుడ పురాణము iv) హరిభట్టు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (iv) | (iii) | (ii) | (i) |
| (C) | (iii) | (iv) | (i) | (ii) |
| (D) | (ii) | (i) | (iii) | (iv) |

88. a) వట్టికోట ఆళ్వారుస్వామి i) కాలభైరవుడు
b) సురవరం ప్రతాపరెడ్డి ii) మోదుగుపూలు
c) దాశరథి రంగాచార్యులు iii) గంగు
d) పైడిమర్రి వెంకట సుబ్బారావు iv) శుద్ధాంతకాంత

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (i) | (iii) | (iv) |
| (B) | (i) | (iv) | (iii) | (ii) |
| (C) | (iii) | (iv) | (ii) | (i) |
| (D) | (iv) | (i) | (iii) | (ii) |

89. a) ఉత్పత్తివాదం i) ఆనంద వర్ధనుడు
b) అనుమితి వాదం ii) భట్ట నాయకుడు
c) భుక్తివాదం iii) శ్రీ శంకుడు
d) అభివ్యక్తి వాదం iv) భట్టలోల్లటుడు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (iv) | (iii) | (ii) | (i) |
| (C) | (ii) | (iv) | (i) | (iii) |
| (D) | (i) | (ii) | (iv) | (iii) |

90. a) కులపతి i) మాడపాటి హనుమంత రావు
b) కవి భూషణ ii) సరోజినీ నాయుడు
c) తెలంగాణా వైతాళికుడు iii) రఘుపతి వెంకటరత్నం నాయుడు
d) భారత కోకిల iv) రాయప్రోలు సుబ్బారావు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (i) | (ii) | (iii) | (iv) |
| (B) | (iii) | (iv) | (i) | (ii) |
| (C) | (ii) | (iii) | (i) | (iv) |
| (D) | (iii) | (i) | (iv) | (ii) |

91. a) అగ్ని i) యశోవతి
b) వరుణుడు ii) గంధవతి
c) వాయవ్యం iii) శ్రద్ధావతి
d) ఈశాన్యం iv) తేజోవతి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (iii) | (iv) | (i) |
| (B) | (i) | (iv) | (iii) | (ii) |
| (C) | (iv) | (iii) | (ii) | (i) |
| (D) | (i) | (iv) | (ii) | (iii) |

92. a) ఆదిన్ శ్రీపతి కొప్పుపై i) రుక్మిణి
b) ఘనుడా భూసురు డేగెనో ii) ద్రౌపది
c) ఉద్రేకంబునరారు శస్త్రధరులై iii) రంతిదేవుడు
d) అన్నములేదు కొన్ని మధురాంబువు iv) బలి చక్రవర్తి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (iv) | (i) | (iii) |
| (B) | (i) | (iv) | (ii) | (iii) |
| (C) | (iv) | (i) | (ii) | (iii) |
| (D) | (i) | (iv) | (iii) | (ii) |

**93.** a) అవిమారకం — i) రాజశేఖరుడు
b) వేణీ సంహారం — ii) మురారి
c) బాలభారతం — iii) భాసుడు
d) అనర్ఘరాఘవం — iv) భట్టనారాయణుడు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (iii) | (iv) | (i) | (ii) |
| (B) | (i) | (ii) | (iii) | (iv) |
| (C) | (ii) | (i) | (iv) | (iii) |
| (D) | (iv) | (ii) | (i) | (iii) |

**94.** a) ప్రకృతా ప్రకృతాలకు పోలిక చెప్పటం — i) అనన్వయం
b) ఉపమేయోపమానాలు ఒకటిగా చెప్పటం — ii) రూపకం
c) ఉపమేయోపమానాలు ఆరోపించబడటం — iii) పరికరం
d) సాభిప్రాయంగా విశేషణంవాడటం — iv) ఉపమ

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (iii) | (iv) | (i) |
| (B) | (i) | (iv) | (ii) | (iii) |
| (C) | (i) | (ii) | (iii) | (iv) |
| (D) | (iv) | (i) | (ii) | (iii) |

**95.** a) రామదాసు — i) వేయిపడగలు
b) గిరిక — ii) చదువు
c) శాంతమ్మ — iii) మానవి
d) వసంత — iv) మాలపల్లి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (A) | (ii) | (i) | (iii) | (iv) |
| (B) | (iv) | (i) | (ii) | (iii) |
| (C) | (i) | (iv) | (ii) | (iii) |
| (D) | (ii) | (iii) | (i) | (iv) |

**VI.** కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

నమ్మితినామనంబున సనాతనానులైనయు మామహేశులన్
మిమ్ముఁ బురాణ దంపతుల మేలు భజింతుగదమ్మ మేటిపె
ద్దమ్మదయాంబు రాశివిగదమ్మహరింబతి సేయు మమ్మనిన్
నమ్మిన వారికెన్నడును నాశములేదుగదమ్మ యీశ్వరీ !

**96.** ఈ పద్యంలో ఉన్న భగణాల సంఖ్య
(A) 12
(B) 10
(C) 8
(D) 14

**97.** 'వారికెన్నడును' ఏ సంధి ?
(A) ఉత్త్వ సంధి
(B) ఇత్త్వ సంధి
(C) ఎత్త్వ సంధి
(D) అత్త్వ సంధి

**98.** ఈ పద్యాన్ని రచించిన కవి బిరుదం
(A) కవిసార్వభౌమ
(B) సహజ పాండిత్య
(C) ఉభయ కవిమిత్ర
(D) కవితా పితామహ

**99.** ఈ పద్యంలో అమ్మ ఎన్ని సార్లు ఆవృత్తమైంది?
(A) 5
(B) 6
(C) 4
(D) 3

**100.** ఈ పద్యంలో కనిపించే రూపక సమాసం.
(A) పురాణ దంపతులు
(B) ఉమామహేశులన్
(C) మేటి పెద్దమ్మ
(D) దయాంబురాశివి

**Space for Rough Work**

Space for Rough Work